క్లుప్తంగా

హుండీ లెక్కింపు



వీరేశ్వరస్వామి ఆలయంలో హుండీ లెక్కింపు సందర్భంగా పూజలు చేస్తున్న అర్చకులు

ఐ.పోలవరం: మురమళ్ల వీరేశ్వర స్వామి దేవస్థానంలో హుండీల ద్వారా రూ.21 లక్షలు పైన ఆదాయం సమకూరినట్టు ఆలయ చైర్మన్ దాట్ల రామకృష్ణం రాజు, సహాయ కమిషనర్ ఈవో వి.సత్యనారాయణ తెలిపారు. అంతర్వేది అసిస్టెంట్ కమిషనర్ యంకేటీయన్వీ ప్రసాద్, తనిఖీ అధికారి రామలింగేశ్వరరావు సమక్షంలో శనివారం హుండీ లెక్కింపు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 206 రోజులకు ప్రధాన ఆలయ హుండీ ద్వారా రూ.21,05,651, అన్నదాన హుండీ ద్వారా రూ.33,490 మొత్తం రూ.21,39,141 ఆదాయం సమకూరినట్లు తెలిపారు. బంగారం 17.650 గ్రాములు, వెండి 181.10 గ్రాములు వచ్చినట్లు తెలిపారు. ధర్మకర్త మండలి సభ్యులు ఆలయ సిబ్బంది, ఆలయ అర్చకులు బ్రహ్మశ్రీ పేటేటి శ్యామల కుమార్, బ్యాంక్ సిబ్బంది, రెవెన్యూ, పోలీస్, సత్య సాయి సేవ కార్యకర్తలు పాల్గొన్నారు.

వాటర్ కూలర్ బహూకరణ

ఐ.పోలవరం: మురమళ్ల వీరేశ్వరస్వామి ఆలయానికి కాకినాడకు చెందిన భక్తురాలు 80 లీటర్ల వాటర్ కూలర్ శనివారం బహూకరించారు. వేములపల్లి మోహనరావు, శకుంతల వారి జ్ఞాపకార్థం స్వర్ణ, భైరవునేని మనోజ్ఞ కూలర్‌ను ఆలయ చైర్మన్ దాట్ల రామకృష్ణంరాజు, అసిస్టెంట్ కమిషనర్ వి.సత్యనారాయణ చేతుల మీదుగా ఆలయానికి అందజేశారు.

ఘనంగా మాజీ ఎంపీ అనురాధ జన్మదినోత్సవం



సీఈసీ సభ్యులు అనురాధకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ ఇజ్రాయిల్ తదితరులు

అల్లవరం: వైఎస్సార్ సీపీ సీఈసీ సభ్యులు, మాజీ ఎంపీ చింతా అనురాధ పుట్టినరోజు వేడుకను పార్టీ శ్రేణులు శనివారం ఘనంగా నిర్వహించారు. మొగళ్లమూరులోని ఆమె నివాసంలో పార్టీ శ్రేణులు ఏర్పాటుచేసిన కేక్‌ను అనురాధ కట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీలు బొమ్మి ఇజ్రాయిల్, కుడుపూడి సూర్యనారాయణ, రాష్ట్ర రైతు విభాగ అధ్యక్షులు జున్నూరి రామారావు, కార్యదర్శి చెల్లుబోయిన శ్రీనివాసరావు, ఎంపీపీ ఇళ్ల శేషగిరిరావు, టౌన్ అధ్యక్షుడు సంసాని నాని, కౌన్సిలర్ మట్టపర్తి నాగేంద్ర, సర్పంచ్ రాయుడు విష్ణు, ఎంపీటీసీలు రాజేశ్వరి, శ్రీశాంతిభవాని, కృష్ణమూర్తి, సాధనాల శ్రీను, కాండ్రేగుల శ్రీను తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

బీటెక్ విద్యార్థి అదృశ్యంపై కేసు నమోదు



నార్ని రాజా

అమలాపురం టౌన్: ఈదరపల్లికి చెందిన బీటెక్ విద్యార్థి నార్ని రాజా అదృశ్యమయ్యాడు. ఇతను అమలాపురం మండలం భట్లపాలెం కళాశాలలో బీటెక్ చదువుతున్నాడు. శనివారం మధ్యాహ్నం రాజా ఇంట్లో నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. మధ్యాహ్నం నుంచి కుటుంబీకులు స్నేహితులు, బంధువులు ఇళ్లకు వెళ్లి వాకబు చేసినా రాజా ఆచూకీ లభించకపోవడంతో అతని తల్లి లక్ష్మి పట్టణ పోలీస్ స్టేషన్‌లో శనివారం ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ సీఐ పి.వీరబాబు తెలిపారు. రాజా ఆచూకీ తెలిస్తే తల్లి లక్ష్మి ఫోన్ 8179791126, సీఐ ఫోన్ 9440796561 నంబర్లకు సమాచారం అందజేయాలని పోలీసులు తెలిపారు.

పూర్వ విద్యార్థుల వితరణ

అమలాపురం టౌన్: స్థానిక వెత్సావారి అగ్రహారంలోని మహాత్మా గాంధీ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో 2000–21 సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వపు విద్యార్థులు తాము చదువుకున్న పాఠశాలకు రూ.50 వేల విలువైన మైక్, స్పీకర్, స్కానర్, ప్రింటర్‌ను వితరణగా సమకూర్చారు. ప్రధానోపాధ్యాయుడు కె.ఘన సత్యనారాయణకు వాటిని శనివారం అందజేశారు. డీఈవో డాక్టర్ షేక్ సలీమ్ బాషా, డీవైఈవో గుబ్బల సూర్యప్రకాశం పూర్వ విద్యార్థులను అభినందించారు. పూర్వపు విద్యార్థుల బృందం ప్రతినిధి అబ్బిరెడ్డి సురేష్ ఆధ్వర్యం వహించారు. ఉపాధ్యాయులు బీఎస్ వెంకటేశ్వరరావుతో పాటు పూర్వ విద్యార్థులు ఉద్దిశ చిన్న, బి.రవికుమార్, కన్నీడి రమేష్, నవుండ్రు రాజేష్, పోతుమూడి శ్రీనివాస్, నల్లా భూషణం పాల్గొన్నారు.

ప్రభుత్వ సంస్థలకు 21న సెలవు

యానాం: దీపావళిని పురస్కరించుకుని యానాం, కారైకల్, పుదుచ్చేరి రీజియన్లకు ఈనెల 21 మంగళవారం సెలవు ప్రకటించినట్లు శనివారం పుదుచ్చేరి ప్రభుత్వ కార్యదర్శి ఎంవీ హిరాన్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా అన్ని ప్రభుత్వ సంస్థలు, బోర్డులు, విద్యాసంస్థలు, కళాశాలలతో సహా అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు, సహకార బ్యాంకులకు సెలవు మంజూరు చేసినట్లు తెలిపారు. యానాంలో 20న దీపావళిని పురస్కరించుకుని సెలవు ప్రకటించారు.

వైద్య కళాశాలల ప్రైవేటీకరణపై పోరు ఉధృతం

- ఉద్యమంలా సంతకాల సేకరణ
- ఎమ్మెల్సీలు సూర్యనారాయణరావు, ఇజ్రాయిల్, పార్టీ కో ఆర్డినేటర్ శ్రీకాంత్



రచ్చబండలో మాట్లాడుతున్న డాక్టర్ శ్రీకాంత్, చిత్రంలో ఎమ్మెల్సీలు సూర్యనారాయణరావు, ఇజ్రాయిల్



వైద్య కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ సంతకాలు చేసిన పత్రాలను చూపుతున్న వైఎస్సార్ సీపీ నాయకులు

అమలాపురం టౌన్: వైద్య కళాశాలల ప్రైవేటీకరణను అడ్డుకుందాం, సంతకాల సేకరణను ఉద్యమంలా చేపట్టి పోరును ఉధృతం చేద్దామని ఎమ్మెల్సీలు కుడుపూడి సూర్యనారాయణరావు, బొమ్మి ఇజ్రాయిల్, నియోజకవర్గ వైఎస్సార్ సీపీ కో ఆర్డినేటర్ డాక్టర్ పినిపే శ్రీకాంత్ ఒకే మాటగా పార్టీ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. స్థానిక వాసర్ల గార్డెన్స్‌లో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నియోజకవర్గ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని 13 నుంచి 16 వార్డులకు సంబంధించి శనివారం నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో వారు ప్రసంగించారు. పార్టీ కో ఆర్డినేటర్ డాక్టర్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో తొలుత పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీకి చెందిన స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, ప్రజలు కోటి సంతకాల సేకరణలో భాగంగా సంతకాలు చేశారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు సంసాని బులినాని అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో పార్టీ రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షుడు జిన్నూరి బాబీ, మున్సిపల్ చైర్‌పర్సన్ రెడ్డి సత్య నాగేంద్రమణి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి చెల్లుబోయిన శ్రీనివాసరావు, పార్టీ జిల్లా అనుబంధ కమిటీల అధ్యక్షుడు మట్టపర్తి నాగేంద్ర, షేక్ అబ్దుల్ ఖాదర్, పార్టీ రాష్ట్ర అనుబంధ కమిటీల ప్రతినిధులు కుడుపూడి భరత్ భూషణ్, ఉండ్రు వెంకటేష్, ఉండ్రు బాబ్జీ, నియోజకవర్గ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు దూడల ఫణి, మున్సిపల్ కౌన్సిలర్లు చిట్టూరి పెదబాబు, నాగారపు వెంకటేశ్వరరావు, చిత్రపు రామకృష్ణ, కట్టోజు సన్నయ్య దాసు, పార్టీ నాయకులు ఈతకోట శ్రావణ్, కల్వకొలను ఉమ, విత్తనాల మూర్తి పాల్గొన్నారు.

వైద్య కళాశాలల ప్రైవేటీకరణపై నిరసన

అల్లవరం: వైఎస్సార్ సీపీ ప్రభుత్వం హయాంలో మంజూరు చేసిన 17 వైద్య కళాశాలలను కూటమి ప్రభుత్వం పీపీపీ విధానంలో ప్రైవేటీకరించడాన్ని వ్యతిరేకిస్తూ చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమం కోడూరుపాడులో శనివారం నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడు కొనుకు బాపూజీ ఆధ్వర్యంలో నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో ఎంపీపీ ఇళ్ల శేషగిరిరావు వైద్య కళాశాలలను ప్రైవేటీకరణకు కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని ప్రజలకు వివరించి సంతకాలు సేకరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కొనుకు గౌతమి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు పరమట శ్రీను, బూత్ కమిటీ కన్వీనర్ తిక్కా ప్రసాదు, యువజన విభాగం అధ్యక్షుడు బళ్ల శ్యామ్, ఎంపీటీసీ పెచ్చెట్టి వెంకటేశ్వరరావు, పార్టీ నాయకులు నిమ్మకాయల శేఖర్, జల్లి శ్రీను, కలగట వెంకటేశ్వరరావు, ముమ్మిడివరపు సుధీర్, కొనుకు బాబురావు, పచ్చిమాల ఏడుకొండలు, పేరి శాస్త్రి, నూటుకుర్తి రాంబాబు, మాకే రామకృష్ణ, ముత్తాబత్తుల రత్నం, నూటుకుర్తి శ్రీను పాల్గొన్నారు.



సాకుర్రులో రచ్చబండలో కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ ఇజ్రాయిల్, కోఆర్డినేటర్ శ్రీకాంత్

ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమం

అమలాపురం రూరల్: రాష్ట్రంలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వ ప్రారంభించిన 17 వైద్య కళాశాలను కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరించడాన్ని వ్యతిరేకిస్తూ వైఎస్సార్ సీపీ కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమం చేపట్టిందని ఎమ్మెల్సీలు బొమ్మి ఇజ్రాయిల్, కుడుపూడి సూర్యనారాయణరావు అమలాపురం నియోజకవర్గం కోఆర్డినేటర్ డాక్టర్ పినిపే శ్రీకాంత్ అన్నారు. రూరల్ మండలం, సాకుర్రు, గున్నేపల్లి అగ్రహారంలో వైద్య కళాశాలను ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ కోఆర్డినేటర్ డాక్టర్ పినిపే శ్రీకాంత్ ఆధ్వర్యంలో శనివారం రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీలు బొమ్మి ఇజ్రాయిల్, సూర్యనారాయణ రావు, శ్రీకాంత్ మాట్లాడుతూ కోటి సంతకాల ప్రజా ఉద్యమం చేసి రాష్ట్ర గవర్నర్ దృష్టికి తీసుకుని వెళతామని తెలిపారు. ఎస్ఈసీ సభ్యులు కుడుపూడి వెంకటేశ్వరబాబు, ఎంపీపీ కుడిపూడి భాగ్యలక్ష్మి, జెడ్పీటీసీ పందిరి శ్రీహరిరామ్‌గోపాల్, వైస్ ఎంపీపీ పోలమూరి బాలకృష్ణ, మండల పార్టీ అధ్యక్షుడు గుత్తుల చిరంజీవిరావు, పార్టీ అనుబంధ విభాగాల నాయకులు సరేళ్ల రామకృష్ణ, ఇళ్ల గోపి, సర్పంచ్ దాసరి అరుణ, బి.నరసింహమూర్తి, మురుగుల రాజు, నాగబత్తుల కొండ, బొక్క కొండ, విప్పర్తి శ్రీను, నాగబత్తుల రాము, కుడుపూడి సత్యనారాయణ పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడిపై సస్పెన్షన్ వేటు

కాట్రేనికోన: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా చెయ్యేరు జెడ్పీహెచ్ పాఠశాలలో మహిళా టీచరుపై వేధింపులకు పాల్పడిన గణిత ఉపాధ్యాయుడు ఎం.వెంకటేశ్వరరావును సస్పెండ్ చేస్తూ ఉన్నతాధికారులు శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. చెయ్యేరు జెడ్పీహెచ్ పాఠశాలలో పని చేస్తున్న వెంకటేశ్వరరావు మద్యం సేవించి తరగతులకు హాజరుకావడంతో పాటు తనను వేధింపులకు గురి చేస్తున్నాడని మహిళా టీచరు డీఈఓకు ఫిర్యాదు చేశారు. కలెక్టరు ఆదేశాలతో డీఈఓ సలీం బాషా విచారణకు త్రిసభ్య కమిటీని నియమించారు. త్రిసభ్య కమిటీ విచారణ చేపట్టి మహిళా టీచర్‌ను వేధింపులకు గురిచేయడం వాస్తవమేనని గుర్తించి నివేదికను కలెక్టరుకు నివేదించారు. మహిళా టీచరుపై వేధింపులకు పాల్పడిన ఉపాధ్యాయుడిని సస్పెండ్ చేయడంతో పాటు సహకరించిన మరొక ఉపాధ్యాయుడిని డిప్యూటేషన్‌పై పల్లం స్కూల్‌కు పంపించారు. దీనిపై డీఈఓ సలీం బాషాను వివరణ కోరగా మహిళా టీచరు వేధింపులపై ఉపాధ్యాయుడిని సస్పెండ్ చేయడం వాస్తవమేనన్నారు.

దివ్యాంగుల కేంద్రంలో దీపావళి సంబరాలు

తాళ్లరేవు: కోరంగి పంచాయతీ సీతారామపురంలోని రిలయన్స్ ధీరూబాయి అంబానీ ఎర్లీ ఇంటర్‌వెన్షన్ సెంటర్, ఉమా మనో వికాస కేంద్రం (ప్రత్యేక అవసరాలుగల పిల్లల పాఠశాల)లో శనివారం దీపావళి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మీపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్టీఫెన్, శ్రీకాంత్, ఉదయకుమారి, సిబ్బంది పాల్గొన్నారు.

కాలుష్య నివారణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలి



విద్యార్థులతో కలిసి స్వచ్ఛ ప్రతిజ్ఞ చేస్తున్న కలెక్టర్ మహేష్‌కుమార్, ఎమ్మెల్యే ఆనందరావు తదితరులు

అమలాపురం టౌన్: కాలుష్య నివారణకు ప్రతి ఒక్కరూ కొంత సమయం కేటాయించి పాటుపడాలని కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ అన్నారు. అమలాపురంలోని జవహర్ లాల్ నెహ్రూ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించిన స్వచ్ఛ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు పరిసరాల పరిశుభ్రత, మొక్కలు నాటడంపై అవగాహన కల్పించారు. కలెక్టర్‌తో పాటు స్థానిక ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, మున్సిపల్ చైర్‌పర్సన్ రెడ్డి సత్య నాగేంద్రమణి, అముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, వార్డు కౌన్సిలర్ తిక్కా సత్యలక్ష్మి పాల్గొన్నారు. పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటా రు. సైకిల్ ర్యాలీని అముడా చైర్మన్ స్వామినాయుడు జెండా ఊపి ప్రారంభించారు. మున్సిపల్ కమిషనర్ వి.నిర్మల్‌కుమార్, హెచ్‌ఎం సీతాదేవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మొక్కలు నాటి కాలుష్యాన్ని నివారించాలి

ఉప్పలగుప్తం: మొక్కలను నాటి కాలుష్యాన్ని నివారించాలని ఎంపీడీవో బి.కృష్ణ అన్నారు. మండలంలోని భీమనపల్లి శ్రీ శిరంగు రంగనాయకమ్మ జెడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో శనివారం ఆయన పాల్గొని మొక్కలను నాటారు. ఎంఈవో సత్తి సత్యకృష్ణ, హెచ్‌ఎం నూకల సత్యనారాయణ, ఏపీవో మేడిద వీరబాబు పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా ఎన్నికల్లో పోటీకి సిద్ధం

యానాం: పుదుచ్చేరి అసెంబ్లీకి వచ్చే ఏడాది 2026 ఏప్రిల్‌లో నిర్వహించనున్న అసెంబ్లీ ఎన్నికల్లో యానాం నియోజకవర్గం నుంచి గెలుపే లక్ష్యంగా పోటీకి సిద్ధంగా ఉన్నట్టు ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్‌అశోక్ పేర్కొన్నారు. శనివారం రాత్రి స్థానిక జీఎస్ గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన కార్యకర్తలు, నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గ పరిధిలో అర్హులకు ఇళ్ల పట్టాల పంపిణీకి ఇప్పటికే ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు. తన సొంత నిధులతో భూములు కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. ఈనెల 23న అర్హుల జాబితాను ప్రకటిస్తానన్నారు. త్వరలో ఆది ద్రావిడ నిధులు విడుదలవుతాయని తెలిపారు. ముందుగా దివంగత నేత మాగాపు సుబ్బారావు చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పండు సిద్దార్ద, నక్కల సుబ్బన్న, కాకి నాగేశ్వరరావు, తాజుద్దీన్‌బాబా, ఎండి అన్సారి, ఎస్ఆర్ ఎంటీ మూర్తి, సబ్బతి లోకేష్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న రిలే నిరాహార దీక్ష



బండారులకంలో రిలే దీక్ష చేస్తున్న మహిళలు

అమలాపురం రూరల్: బండారులంకలో చెత్తను తరలించాలని చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శనివారం నాల్గవ రోజుకు చేరాయి. పంచాయతీ మూడవ వార్డు మెంబర్ కట్టా చండీప్రియ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ దీక్షకు మద్దతుగా ఎంపీటీసీ కామిశెట్టి కుసుమ, వార్డు ప్రజలు దంగేటి సరోజిని, సరెళ్ల సూర్యకుమారి, కట్టా మంగాదేవి, కోట రత్నకుమారి, కాండ్రేకుల భవాని, జల్లి మంగాదేవి, కట్టా ఈశ్వరి కుమారి, కాండ్రేకుల దుర్గ, మత్సా జాని, దొంగ భవాని, జల్లి ప్రేమ కుమారి, వీరవాసరపు విజయదుర్గ, సరెళ్ల సూర్యకాంతం, దొమ్మేటి సీత, దొంగా శ్రీ లక్ష్మి తదితరులు దీక్షలో పాల్గొన్నారు. కాశిన పద్మావతి, గుమ్మిడి రాజశ్రీ, కామిశెట్టి శ్రీను, దంగేటి రుద్ర, సరెళ్ల రామకృష్ణ, దంగేటి వెంకటశెట్టి, కారుపర్తి మల్లేశ్వరరావు, దంగేటి బాబ్జి, దంగేటి శ్రీను, ఊటుకూరి సుబ్రహ్మణ్యం, వాసా దొరబాబు, గుత్తుల ఏసు, ఇనుమర్తి లింగమూర్తి, అంకం పెదరాజు దీక్ష శిబిరాన్ని సందర్శించి సంఘీభావం ప్రకటించారు.

లక్ష్మణరావుకు ఘన నివాళి



లక్ష్మణరావు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ ఇజ్రాయిల్, తదితరులు

ఉప్పలగుప్తం: వైఎస్సార్ సీపీ మండల ప్రధాన కార్యదర్శి పినిపే జయరాజు తండ్రి పినిపే లక్ష్మణరావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ సందర్భంగా శనివారం ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్ జయరాజు కుటుంబ సభ్యులను పరామర్శించి లక్ష్మణరావు చిత్రపటానికి నివాళులర్పించారు. జెడ్పీటీసీ సభ్యుడు పందిరి శ్రీహరి రామ్‌గోపాల్, సర్పంచ్ పెయ్యిల రాజ్‌కుమార్, దళిత నాయకులు గెడ్డం సురేష్‌బాబు, కుసుమే వెంకన్న, నక్కా చంద్రశేఖర్, యాళ్ల చిన్నా, అడపా రమేష్ నివాళులర్పించారు.

జగన్నాథరావు మృతికి పలువురి సంతాపం



జగన్నాథరావు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

తాళ్లరేవు: ముమ్మిడివరం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ కో–ఆర్డినేటర్ పొన్నాడ వెంకటసతీష్‌కుమార్ చిన్నాన్న పొన్నాడ జగన్నాథరావు మృతికి పలువురు సంతాపం తెలియజేసారు. ఈ సందర్భంగా జగన్నాథరావు చిత్రపటానికి పార్టీ తాళ్లరేవు మండల అధ్యక్షుడు కాదా గోవిందకుమార్, పార్టీ యువజన విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి వుంగరాల సంతోష్, పి.మల్లవరం సర్పంచ్ పంపన రామకృష్ణ, వేగేశ్న రమేష్ రాజు, కామాడి భైరవమూర్తి, నీలపాల శ్రీను, బల్ల దుర్గాప్రసాద్ తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఎమ్మెల్సీ ఇజ్రాయిల్ పరామర్శ

అమలాపురం టౌన్: ముమ్మిడివరం మాజీ ఎమ్మెల్యే, ఆ నియోజకవర్గ వైఎస్సార్ సీపీ కో ఆర్డినేటర్ పొన్నాడ వెంకటసతీష్‌కుమార్‌ను ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్ శనివారం పరామర్శించారు. మాజీ ఎమ్మెల్యే సతీష్‌కుమార్ చిన్నాన్న పొన్నాడ జగన్నాథరావు అనారోగ్యంతో అమలాపురంలో మృతి చెందిన సంగతి తెలిసిందే. అమలాపురంలోని దివంగత జగన్నాథరావు ఇంటికి ఎమ్మెల్సీ వెళ్లి సతీష్‌కుమార్‌ను పరామర్శించి, సంతాపం తెలిపారు. జగన్నాథరావు చిత్ర పటానికి పూలమాల వేసి ఎమ్మెల్సీ నివాళి అర్పించారు. పార్టీ సీఈసీ సభ్యుడు పితాని బాలకృష్ణ తదితరులు సతీష్‌కుమార్‌ను, జగన్నాథరావు కుమారుడు కుమార్‌ను పరామర్శించారు.

నిర్మాణ రంగానికి ఇసుక సరఫరా చేయాలి

అమలాపురం రూరల్: జిల్లా పరిధిలోని అన్ని ఇసుక స్టాక్ యార్డుల నుంచి నిర్మాణ రంగ డిమాండ్‌కు అనుగుణంగా ఇసుక సరఫరా చేయాలని కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ కమిటీ సభ్యులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లో జిల్లాస్థాయి ఇసుక కమిటీ సభ్యులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈనెల 16 నుంచి 27 రీచ్‌లలో ఇసుక తవ్వకాలను పునరుద్ధరించనున్నట్టు తెలిపారు. వశిష్ఠ, గౌతమి నదుల్లో ఇసుక తవ్వకాలు, ప్రస్తుతం ఉన్న అనుమతులు, పెండింగ్ రీచ్‌ల అంశాలపై ఆయన సమీక్షించారు. అక్రమ తవ్వకాలు, ఇసుక అక్రమ రవాణా నిరోధానికి, బ్లాక్ మార్కెట్ నిరోధానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా భూగర్భ గనుల శాఖ సహాయ సంచాలకులు ఎల్. వంశీధర్‌రెడ్డి, ఆర్డీవోలు కే మాధవి, పి. శ్రీకర్, డి.అఖిల డీపీవో శాంతలక్ష్మి, జిల్లా రవాణా అధికారి డి.శ్రీనివాసరావు, ఆర్అండ్‌బీ ఎస్ఈ బి.రాము, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

నడక వ్యాయామంతో ఆరోగ్యం



అమలాపురం మహిళా వాకర్స్ క్లబ్‌కు అధ్యక్షులుగా పనిచేసిన వారిని సత్కరించిన వాకర్స్ ప్రతినిధులు

అమలాపుం టౌన్: నడక వ్యాయామంతో సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని వాకర్స్ క్లబ్ సభ్యులు అన్నారు. అంతర్జాతీయ స్థాయిలో రజతోత్సవం జరుపుకుంటున్న మహిళా వాకర్స్ క్లబ్‌లలో అమలాపురం మహిళా క్లబ్ మూడవదని, జిల్లాలో మొట్టమొదటిదని వాకర్స్ అంతర్జాతీయ అధ్యక్షురాలు ఎం.ప్రభావతి అన్నారు. స్థానిక శ్రీకళా గ్రాండ్‌లో శనివారం నిర్వహించిన అమలాపురం మహిళా వాకర్స్ హెల్త్ క్లబ్ రజతోత్సవ వేడుకలకు ప్రభావతి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ వేడుకల్లో క్లబ్ తొలి అధ్యక్షురాలు కస్తూరి సత్యవాణి నుంచి 25వ అధ్యక్షురాలిగా పనిచేసిన యర్రమిల్లి అనంతలక్ష్మి వరకూ 25 మంది అధ్యక్షురాళ్లను ఘనంగా సత్కరించి అభినందించారు. జిల్లా వాకర్స్ 103 గవర్నర్ సప్పా నాగేశ్వరరావు, వాకర్స్ రీజనల్ కౌన్సిలర్ బండి శ్రీనివాసరావు, ఏరియా కో ఆర్డినేటర్ తేతల సత్యనారాయణరెడ్డి, వాకర్స్ అంతర్జాతీయ మాజీ అధ్యక్షుడు డాక్టర్ పీఎస్ శర్మ అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం మెన్ వాకర్స్ క్లబ్ అధ్యక్షులుగా పనిచేసిన వారిని ఘనంగా సత్కరించారు. మహిళా వాకర్స్ క్లబ్ కార్యదర్శి గోటేటి లక్ష్మి, కోశాధికారి కంకటాల విజయలక్ష్మి, మాజీ అధ్యక్షురాలు, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ కల్వకొలను ఛాయాదేవి ప్రసంగించారు. క్లబ్ మాజీ అధ్యక్షురాళ్లు ఉషారాణి, రాజేశ్వరి, రామతులసి, సత్యకుమారి, అనంతలక్ష్మీదేవి పాల్గొన్నారు. అనంతరం జిల్లా వాకర్స్ బులిటన్ ఎడిటర్ పుత్సా కృష్ణ కామేశ్వర్ రూపొందించిన రజతోత్సవ ప్రత్యేక సంచికను అంతర్జాతీయ అధ్యక్షురాలు ప్రభావతి విడుదల చేశారు. ఈ వేడుకల్లో జిల్లాలోని వాకర్స్ క్లబ్‌ల ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణకు జాగ్రత్తలు తీసుకోవాలి

అమలాపురం రూరల్: దీపావళి సందర్భంగా అలంకార లైటింగ్, బాణసంచా వల్ల కలిగే ప్రమాదాలను నివారించడానికి తూర్పు విద్యుత్ పంపిణీ సంస్థ పరిధిలో అంబేడ్కర్ కోనసీమ విద్యుత్ వినియోగదారులు కీలకమైన విద్యుత్ భద్రతా సలహాను జారీ చేశామని ఎస్ఈ ఎస్.రాజేశ్వరి తెలిపారు. విద్యుత్ అలంకరణ భద్రతపై ముఖ్య సూచనలు పాటించాలన్నారు. బహిరంగ అలంకరణ కోసం నాణ్యమైన లైట్లను ఉపయోగించాలని సూచించారు. దీపావళిని సురక్షితంగా సంతోషంగా జరుపుకోవాలని ఆమె సూచించారు.

బాలికలకు చదువే ఆయుధం

అల్లవరం: బాలికలకు చదువే ఒక ఆయుధమని ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు అన్నారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని అల్లవరం ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించారు. విద్యార్థులు తల్లిదండ్రుల మాట వింటూ చదువులో రాణిస్తూ ఉత్తమ ఫలితాలు సాధించి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే అన్నారు. అనంతరం గర్భిణులకు సామూహిక సీమంతం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఇళ్ల శేషగిరిరావు, శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ కదలి వెంకటేశ్వరరావు, క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ దెందుకూరి సత్తిబాబురాజు తదితరులు పాల్గొన్నారు.

ఆయుష్మాన్ భారత్ వైద్య సేవలు నిలిపివేత

యానాం: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎన్‌టీఆర్ వైద్యసేవ బకాయిలను పరిష్కరించకపోవడంతో పలు ఎన్‌టీఆర్ వైద్యసేవ పరిధిలోని ఆసుపత్రులు ఈనెల 13 నుంచి సమ్మె చేస్తున్నట్లు శనివారం జిల్లా సమన్వయకర్త డాక్టర్ రాధాకృష్ణ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో యానాం ప్రాంతానికి చెందిన ఆయుష్మాన్ భారత్ పథకానికి సంబంధించి రోగులు నగదు రహిత చికిత్స విషయంలో ఇబ్బందులు పడుతున్నారన్నారు. అన్ని ఆయుష్మాన్ భారత్ ఎంప్యానల్ ఆసుపత్రులు కాకినాడ ఎన్‌టీఆర్ వైద్యసేవ ఎం ప్యానల్ ఆసుపత్రులకు అనుసంధానించి ఉన్నాయని తెలిపారు. అందువల్ల సమ్మె చేస్తున్న ఆసుపత్రుల జాబితాను విడుదల చేశామని, రోగులు సహకరించాలని డాక్టర్ రాధాకృష్ణ కోరారు.

